కాబట్టి మీరు అల్లాహ్ను ఏదైనా అడిగినప్పుడు, ఆయనతో ఫిర్'దౌస్ స్వర్గాన్ని ప్రసాదించమని వేడుకోండి

ఉబాదహ్ బిన్ సాబిత్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన, రసూలూల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: "స్వర్గంలో వంద స్థాయిలు ఉంటాయి, ప్రతి రెండు స్థాయిల మధ్య ఆకాశం మరియు భూమి మధ్య దూరం అంత ఉంది. ఫిర్'దౌసు స్వర్గం అత్యున్నత స్థాయి స్వర్గం, మరియు దాని నుండి స్వర్గం యొక్క నాలుగు నదులు ఉద్భవిస్తాయి మరియు దాని పైనే అర్ష్ సింహాసనం ఉంది. కాబట్టి మీరు అల్లాహ్ను ఏదైనా అడిగినప్పుడు, ఆయనతో ఫిర్'దౌస్ స్వర్గాన్ని ప్రసాదించమని వేడుకోండి." [ప్రామాణికమైన హదీథు] [అత్తిర్మిదీ నమోదు చేసినారు:]

స్వర్గంలో వంద స్థాయిలు మరియు హోదాలు ఉన్నాయని ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం తెలిపినారు, ప్రతి రెండు స్థాయిల మధ్య దూరం స్వర్గం మరియు భూమి మధ్య దూరం అంత ఉంది. ఈ స్వర్గాలలో అత్యున్నతమైనది ఫిర్దౌస్ స్వర్గం, దాని నుండి స్వర్గంలోని నాలుగు నదులు ప్రవహిస్తాయి మరియు ఫిర్దౌస్ పైనే అర్ష్ సింహాసనం ఉంది. కాబట్టి మీరు అల్లాహ్ ను ఏదైనా అడిగితే, మొత్తం స్వర్గాలలో అన్నింటికంటే పైన ఉన్న ఫిర్దౌస్ స్వర్గం కోసం అడగండి.

http://sunnah.global/hadeeth/te/show/65188